యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 20 2018 జూన్ 1-15 పేజీలు : 8


సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.



పరమాత్మను ఒకటి అడిగితే ఒకటే వస్తుంది. అడగకపోతే అన్నీ వస్తాయి.
- డా.టి.కె.వి. రాఘవన్



సామర్థ్యాన్ని సమాధిచేసే వెర్రి నాయకులే ఇప్పుడెక్కువ కనబడుతున్నారు
- డా.నిరీక్షణ కె.కంచర్ల, హైద్రాబాద్.



కోరిక కొన్నాళ్లే బ్రతికిస్తుంది. ఆశ చచ్చేదాక బ్రతికిస్తుంది. కాని, ఆశయం.. చావే లేకుండా చేస్తుంది.
- మహేష్‌బాబు
నెం.1 (నేనొక్కడినే) సినిమాలో




ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది. ★ ఆస్తికులు (దేవుడు న్నాడని నమ్మువారు) కానీండి, క్రైస్తవులు కానీండి 'దేవుని నమ్మినవారు' పూజింపవలసింది కేవలం దేవున్ని, ఆయన నామాన్ని మాత్రమే. లోకంలో అనేకులు దేవున్ని పూజించుటకు బదులు మనుష్యులలో ఘనులైన వారిని పూజించుట చూస్తున్నాము. అలా పూజింపబడువారు పూజార్హులా అని ఆలోచిస్తే వారెప్పటికిని పూజార్హులు కానేరరు. దేవునితో ఎవరు సమానులు కారు. చరాచర సృష్టిని చేసి తన మహిమాబలాతిశయజ్ఞానంతో పరిభ్రమింపచేసి, విశ్వంలో గల ఎటువంటి పదార్థం వలన నశింపకుండునట్లు కాచి, కాపాడుతున్న దేవునితో ఎవరు సమానులు కాగలరు? ఆలోచించండి! మనం ఎవరిని ఆయనతో సమానునిగా చేయగలం? దేవుని శక్తి నెరిగిన వారెవరూ అలా చేయుటకు సాహసించలేరు. మానవులలో ప్రసిద్ధి చెందినవారు గౌరవింప దగినవారు. వారు బ్రతుకుకాలంలో చూపిన మంచి నడత వారిని సన్మానానికి పాత్రులునుగా చేస్తుంది. వారిని తోటివారిచే సన్మానింపదగిన వారిగా మారుస్తుంది. ఇందులో ఎటువంటి సందేహమక్కరలేదు. 2లో

## 'కల్వరి టెంపుల్' చల్లని మజ్జిగ!




మియాపూర్, హైద్రాబాద్ : కల్వరి టెంపుల్ డా.సతీశ్‌కుమార్ తమ సంఘమున్న మియాపూర్ ప్రాంతంలో ఓ కౌంటర్ ప్రారంభించి చల్లని మజ్జిగ, నీరు ఉచితంగా అందిస్తున్నారు. ఎండాకాలం కాస్త ఉపశమనం పొందేందుకు అటు వెళ్లే వారికది ఎంతో ఉపయుక్తంగానుంది. డా.సతీశ్‌కుమార్ ఇలాంటివి హైద్రాబాద్ అంతటా పెట్టడమేగాక, ప్రయోజకపరమైన ఇతర కార్యక్రమాలూ విస్తరిస్తే బావుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు విషయం తెలిసిన పలువురు పాస్టర్లు, విశ్వాసులు.

తెలంగాణ

### సేవకు ..సహకారం!

## సంగారెడ్డి జిల్లా సేవకులకు ఉచిత వేదికగా 'కంఫర్ట్ హౌస్ ఆఫ్ ప్రేయర్' చర్చ్!

సీనియర్ పాస్టర్ 'ఎ.యం.అబ్రహాము', వారి కుమార్తె 'సిస్టర్ రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్'లు సంగారెడ్డి పరిసర ప్రాంతీయులకు సేవలో అనేక రకాలుగా సహకరిస్తుంటారు. వారు ఆరాధన చేసే బిల్డింగ్‌ను సహితం సేవకులకు ఉచితంగానే ఇస్తుంటారు. కనీసం కరెంట్ బిల్లుకూడా అడగరని తెలస్తోంది. పాస్టర్లు ఏర్పాటు చేసుకునే మీటింగులు, సెమినార్లు, కూటములు తదితర కార్యక్రమాలకు వారందిస్తున్న ప్రోత్సాహాన్నిబట్టి మన్ననలను పొందుతున్నారు. కనీసం కరెంట్ చార్జీలైనా తీసుకోవచ్చు కదా అని ప్రశ్నిస్తే – నా కుమార్తె శ్రీమతి రేచల్ ఆలీస్ ఫీల్‌బర్ట్ అందుకు ఒప్పదు బ్రదర్ అని పాస్టర్ అబ్రహాము 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజుకు తెలిపారు. ఇలాంటి ఉదార స్వభావం తెలుగు రాష్ట్రాలంతటాఉంటే క్రైస్తవసమాజానికి చేకూరే లబ్ది అంతా ఇంతా అని చెప్పనలవి కాదంటున్నారు ఈ సంగతి విన్నవారు. ఇక్కడ కార్యక్రమాలు జరిపించుకునేవారు మాకోసం ప్రార్థిస్తే చాలన్నది వారికోరిక. అవసరార్థులకు అందరూ తమకున్నంతలోనే ఏదైనా ఉచితంగానే ఇచ్చేందుకు ప్రయత్నించాలని ఇటువంటి సేవలు తెలిసిన పలువురు కోరుతున్నారు.

## బిషప్ యం.దయామణి జ్ఞాపకార్థ కూడిక!



ఏలూరు : మన్నా సంస్థకు చెందిన బిషప్ యం.ఎలీషా రాజు శ్రీమతి మరియు పాస్టర్ జ్యోతిరాజుకు తల్లి అయిన బిషప్ యం.దయామణి మే నెల 28 తేదీన ప్రభువునందు నిద్రించిన సంగతి తెలిసిందే! జ్ఞాపకార్థ కూటమిని ఈనెల ఏడో తేదీన జరిపారు. సెయింట్ గ్జేవియర్ స్కూల్ గ్రౌండ్ అందుకు వేదికైంది. వారి కుటుంబ ఆదరణ కొరకు తెలిసినవారు ప్రార్థించారు. బిషప్ యం.దయామణి ప్రార్థనలు వారికెంతో బలాన్నిచ్చేవని పలువురు తెలుపుతున్నారు.

## ఆలీవర్ రాయి 'మేలుకొలుపు'



- ప్రతీవారం ఓ క్రొత్త అంశం
- లైవ్ ఫోన్ కాల్స్ ద్వారా సమస్యాపరిష్కారం

ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డు (విజయవాడ)లో 'క్రైస్తవుల మహా సమ్మేళనం' మహాసభను దిగ్విజయంగా జరిపి, రాష్ట్రవ్యాప్త చర్చకు తెరలేపిన ఆలీవర్ రాయి **'మేలుకొలుపు'** అనే మరో నూతన కార్యక్రమం మొదలెట్టారు. ఈ కార్యక్రమం ప్రతీ సోమవారం 'ఆరాధన' టివిలో ఉదయం 10 నుంచి పదిన్నర వరకు, 'రక్షణ' టివిలో సాయంత్రం 7గం॥ల నుంచి ఏడున్నర గంటల వరకు వీక్షించగలరు. క్రైస్తవ సమాజం చైతన్యపర్చబడాలి, వివేకవంతులై అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ మేలుకొలుపు అనే వినూత్న టి వి ప్రోగ్రాం ద్వారా సమస్యాపరిష్కారాలు తెలపనున్నారు. మనం తెలుసుకోవలసిన అనేక కీలక విషయాలపై ఇదో వినూత్న చర్చా కార్యక్రమంగా గుర్తించబడుతోంది!

ప్రస్తుత పరిస్థితుల్లో క్రైస్తవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు.. వాటి పరిష్కారాలు చర్చించడమేగాక తద్వారా మన బాధ్యతలను గుర్తుచేస్తూ.. ముందుకు సాగేదెలా అన్నది తెలిపేట్లు కార్యక్రమాలు రూపుదిద్దుకొంటున్నాయి. కాబట్టి మీకు అవకాశమున్నంత మేరకు ఆ యా కార్యక్రమాలు చూడగలరు. అందున్న విషయాలపై మీ స్పందన తెలుపగలరని కోరుతున్నాం.

క్రైస్తవుల ప్రయోజనార్థం వస్తున్న 'మేలుకొలుపు' కార్యక్రమంపై మీ స్పందన మరిన్ని మేలులు చేకూరుస్తుందని భావిస్తున్నాం.

– క్రైస్తవ నాయకులు, పాస్టర్లు ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం.

(దీనిపై మీ స్పందనలను 'క్రైస్తవనాడు' పేపరూ ఆహ్వానిస్తోంది - ఎడిటర్)

## ఐశ్వర్యం అంటే?!



ప్రొ.శామ్ కుమార్
ఎ.పి.థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం.

1. తల్లిదండ్రులను రోజూ చూడగలగటం...
2. భార్యాభర్తలు అనుకూలంగా ఉండటం...
3. చెప్పినమాట వినే సంతానం ఉండటం...
4. ఋణాలు లేకపోవటం...
5. మన అవసరానికి తగ్గ ధనం ఉండటం...
6. ఏదైనా తిని అరిగించుకొనే శక్తి ఉండటం...
7. మనకోసం కన్నీరుకార్చే మిత్రులుండటం...
8. పదిమందిలో గౌరవించబడటం...
9. ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉండటం...

ఇదీ ఐశ్వర్యం అంటే..!

## పాస్టర్ ఎస్.వి.నరసింహారావు (విలియమ్స్) జ్ఞాపకార్థ కూటమి!



1933 - 2018

భీమిలి ప్రాంతంలో సేవ చేస్తున్న పాస్టర్ ఎస్.వి.పి.డి. ప్రభాకర్ తండ్రి పాస్టర్ ఎస్.వి. నరసింహారావు జ్ఞాపకార్థ కూటమికి సేవకులు హాజరై వారి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించారు. వారు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో చేస్తూ పాస్టర్‌గా సేవలందించారు.




(మొదటి పేజీ తరువాయి)

మనలో అనేకులు వారు చూపిన, చేసిన వాటివైపు ఆకర్షించబడి, వారిని అనుకరించే వారిగా ఉండుటకు ఇష్టపడ్తారు. అలా మానవులందరూ మంచి మార్గాన నడవాలన్నదే దేవుని సంకల్పం. అందుకే దేవుడు అలాంటి వారిని భూమిపై గొప్పగా జీవింపజేస్తారు. వారికి ఘనత కలుగజేస్తారు. అలాంటి ఘనత పొందిన వారిలో ప్రభువైన యేసుక్రీస్తు అగ్రగణ్యులుగా మనకు కనబడతారు. ప్రపంచంలో కాలాన్ని లెక్కించుటకు ఆయన 'శకాన్ని' వాడుట మనకు తెలుసు. చరిత్ర, కాలాన్ని లెక్కించుటకు ఆయనే మధ్యవర్తి. ఆయనకు ముందు సం॥లను 'క్రీస్తు పూర్వమని', ఆయన జన్మించిన తరువాత సం॥లను 'క్రీస్తు శకమని' లెక్కించుట జగద్విదితం. ఆయన శకపురుషుడు, అద్వితీయుడు (ద్వితీయుడు లేనటువంటివారు) ఒకే ఒక్కరు. అటువంటి స్థానం ఇప్పుడు మరెవరికి ఇచ్చుటకు వీలుకాదు. ఇచ్చుటకు ప్రపంచ మేధావులు ఆలోచన చేసినా అది కుదిరే పనికాదు. యేసుక్రీస్తుకు అంతటి ఘనత కలుగుటకు కారణం మనందరి తండ్రియైన పరలోకపు దేవుడు. మనుష్యులు ఆయనను 'శకపురుషునిగా' ఎలక్షను ద్వారా ఎన్నుకోలేదు. శకపురుషునిగా ఎన్నుకొనుటకు కొందరి ఘనులమధ్య పోటీ నిర్ణయిస్తే అది ప్రపంచయుద్ధానికే దారితీస్తుందేమో? ఎందుకంటే ప్రపంచంలో అనేక మతాలు.. జాతులు, ఒకరంటే ఒకరికి పడదు. అందువల్ల ఒకరిపై ఒకరికి ద్వేషంపెరిగి, 'శకపురుషుడుగా', ఒకరు మావాడంటే ఇంకొకరు మావాడే కావాలని యుద్ధాలు చేయుటకు వెనుకాడని రోజులివి.

యేసుక్రీస్తు భూమిపై సామాన్యునిగా పుట్టి, అసామాన్యునిగా జీవించినట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. దేవుడు ఆయనపై అపారప్రేమను కనపర్చినట్లు ఆస్తికులు పరిశుద్ధ గ్రంథమందు గల ఆయనచరిత్రను చదివితే

సుళువుగా గ్రహింపగలరు. దేవుని జ్ఞాన గ్రంథమైన పరిశుద్ధ గ్రంథమందు ఆయన గూర్చి దేవుని కుమారునిగా వ్రాయబడింది. అది లోకంలో అనేకుల (క్రైస్తవుల)చే నమ్మబడింది. పరిశీలించి పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించిన వారెవరైనా ఆయనను దేవుని కుమారునిగా అంగీకరించుటకు ఇష్టపడుదురు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధ గ్రంథమందు వ్రాయబడిన కొన్ని వచనాలు చూసి గ్రహిస్తే ఆయన 'పూజార్హుడు'అని సులువుగానే గ్రహించొచ్చు.

**నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని(తండ్రియైన దేవుని) చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితిని.** ★ ఈ మాట యేసుక్రీస్తు భూమిపై జీవించుకాలంలో పలికినది. పలికిన మాట నెరవేర్చుకొనుటకు ఆయన చూపిన సహనం, ప్రేమ, దయ మరువరానిది. దైవత్వాన్ని మానవత్వంలో చూపిన ఘనుడాయన. (చివరి భాగం తదుపరి 16-30 పేపర్లో)

# ఫిర్యాదు



డా.పి.బి.మనోహర్
తెనాలి

**మనము దేవుని వలన మేలు అనుభవించుదుమా? కీడును మనము అనుభవింప తగదా? యోబు 2:10**

సెరారత్ అనే ఒక పర్వత ప్రాంతములో ఒక సాదువుల ఆశ్రమము ఉన్నది. అక్కడ ఉండే సాదువులు ఎంతో వినయముతోనూ, క్రశిక్షణతోనూ ఉండి అన్ని విషయాలు అభ్యసించాలి. వారి ముఖ్య సూత్రము ఏమి అనగా అక్కడ ఉండే యువకులందరూ నిశ్శబ్దతను పాటించాలి. రెండు సంవత్సరములకు ఒక్కసారి మాత్రమే వారు రెండు మాటలు మాట్లాడుటకు అనుమతించబడతారు.

ఒక అబ్బాయి ట్రైనింగ్ తీసుకొనుటకు ఆ ఆశ్రమములో చేరాడు. మొదటి రెండు సంవత్సరములు పూర్తి చేసిన తరువాత అతని అధికారి అతనిని పిలచి "నీవు రెండు మాటలు చెప్పవచ్చును" అని అన్నాడు. వెంటనే ఆ అబ్బాయి "ఆహారము బాగోలేదు" అని అన్నాడు.

మరో రెండు సంవత్సరములు గడిచిపోయినవి. అతనిని ఆశ్రమ అధికారి గదిలోనికి పిలచి "నీవు రెండు సంవత్సరములుగా ఏమి మాట్లాడకుండా నీ శిక్షణ పూర్తి చేసావు? ఇప్పుడు నాలుగు మాటలు పలకవచ్చును" అన్నాడు. అందుకు అతడు "ఆహారములో మార్పు ఏమీ రాలేదు" అన్నాడు మరు రెండు సంవత్సరములపాటు శిక్షణ పూర్తి చేసాడు. శిక్షణ పూర్తయిన తరువాత అధికారి అతనిని గదిలోనికి పిలచి "ఎలా ఉంది?" అని అడిగినప్పుడు అతడు "నేను వెళ్లిపోతున్నాను. నాకు ఇక్కడ బాగోలేదు" అని అన్నాడు. అధికారి ఆ అబ్బాయిని చూచి "నాకు ఇదేమీ ఆశ్చర్యముగా లేదు. నీవు వచ్చినప్పటి నుండి ఫిర్యాదు చేస్తూనే ఉన్నావు" అని అన్నాడు.

ఈ కథ నిజంగా జరిగిందో లేదో, స్పెయిన్‌లోని సెరారాత్ పర్వత ప్రాంతములో అటువంటి ఆశ్రమము ఉన్నదో లేదో నాకు తెలియదు. కాని మీ జీవితాన్ని రెండు మాటలలో వర్ణించమని ఎవరైనా మీతో అంటే మీరు ఏమి చెబుతారు? మీ జీవితములో జరిగిన ఒడిదుడుకులు, కష్టములు, మీకు జరిగిన అన్యాయములు, నష్టములు ఏకరువు పెడతారా? లేక మీ జీవితములో జరిగిన ఆనందకరమైన విషయములు చెబుతారా? మనము ఫిర్యాదు చేసేవారిలా ఉండకూడదు.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం

-ఎడిటర్




## గంటెల ప్రకాశ్ పెళ్లి.. లొల్లి?! ఏ సంగతీ తెలపని ప్రకాశ్!

- పోలీస్ కేసు నమోదు!
- అజ్ఞాతంలో ప్రకాశ్
- ఇప్పటివరకు సహకరించి
- ఈ సంగతులు వెలువడిన తర్వాత ప్రకాశ్‌ను విబేధిస్తున్న ఆయన అభిమానులు!
- ప్రకాశ్ చేస్తున్న కార్యక్రమాలన్నీ ఆగినవైనం?!
- వీటిపై ప్రకాశ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

(మరిన్ని వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో!)






## లోకోక్తులు

➜ దేవుడు నీకు ఒక ముఖం ఇస్తే, నీవు మరొకదానిని తయారుచేసుకున్నావు - షేక్ స్పియర్.

➜ అహంకారము, గర్వమును విడిచిపెట్టినవానికే దైవ దర్శనము కలుగుతుంది.

- రామకృష్ణ పరమహంస

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# లెక్కప్పగించాలి

## జాగ్రత్తసుమా!

మనలో అనేకులు దేవుని సేవ చేస్తున్నామంటూ అనేకరకాలుగా తమ జీవనాన్ని వెళ్లదీస్తుంటారు. అయితే వారు చేసేవన్నీ దైవానుకూలమా, కాదా? అని ప్రశ్నించుకొంటూ సరిచేసుకొంటున్నవారు తక్కువగానే కన్పడుతుంటారు. కొందరైతే పరిచర్యంటూ అమాయక క్రైస్తవ ధనవంతుల వద్ద దండుకొంటూ విదేశీయుల్ని సహితం తమబుట్టలో వేసుకొంటుంటారు. ఈ రెండు కోవలకు చెందిన వారెందర్నో మీరూ చూచే ఉంటారు. యథార్థంగా సేవచేసుకొంటూ జీవిస్తున్నవారూ లేకపోలేదు. కాబట్టి విశ్వాసులు ఆ యా సేవకులను పరీక్షించాలి. ఎవరికి పడితే వారికి తమ సహాయ సహకారాన్ని గుడ్డిగా అందిచుట తప్పని గ్రహించాలి. మిమ్మల్ని 'లోకంలో' దేవుడు ఆశీర్వదించింది తన పరిచర్యకు సహకరిస్తారనే. ఈ విషయం విశ్వాసులు మరిముఖ్యంగా తెల్సుకోవాలి. అందువల్ల నేటిదినాల్లో విశ్వాసులు బహుజాగ్రత్త కలిగుండాలి. మీ వల్ల సహాయం పొందేవారు సేవలో అనేకులకు మాదిరికరంగా ఉన్నారా లేదాయన్నది ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవాలి. ఆ యా సేవకులు దినమంతా ఎలా ఉంటున్నారు? వారి కుటుంబం ఎలా ఉంటోంది? వారి బిడ్డలకు దేవునిలో అనగా వాక్యంలో ఎంత అవగాహనుంది? వారికున్నంతలో ఎదుటివారికి తమ సహకారాన్ని అందిస్తున్నారా లేదాయని చూడాలి. అలా అనేక అంశాలు పరీక్షించాలి. ఆ తర్వాతే వారికి మీ సహకారాన్ని అందించాలి. తెల్లవారి లేచినప్పటినుండి గొప్పవారనుకునే వారి ఇండ్లకు తిరుగుతూ వారిని మాత్రమే ఘనపర్చు సేవకులు సేవకులే కారని గ్రహించండి. అట్టి వారు ఎంతసేపూ లోకాశలతోనే బ్రతుకుతుంటారు. వారు నోరు విప్పితే వచ్చే ప్రతిమాటా 'లోకానికి' సంబంధించినదై ఉంటుంది. దేవుని మాట అనగా పరిశుద్ధ గ్రంథం వారికక్కర్లేదు. అందువల్లే పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి వారు మిమ్మల్ని బలపర్చలేరు. కాబట్టి మనందర్ని లెక్క అడిగే దేవుడున్నాడని జాగ్రత్త పడి పరిచర్యలకు సహకరించాలి. ఆ సహకారం సక్రమమైనదైయుండాలి. తద్వారా దేవుని పరిచర్య ఘనంగా జరగాలి. మన సహకారం మన స్తోమతకు 'తగిన' విలువ కలదైయుండాలి. అట్టి సహాయ సహకారాలనే దేవుడు ఇష్టపడతారు. దేవుని ఇష్టాన్ని నెరవేర్చుదాం.ఆయన అందర్నీ లెక్క అడిగే దేవుడని గుర్తుంచుకొని భయభక్తులతో జీవిద్దాం.

*కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము* ★

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
|---|---|
| Andhra Bank | State Bank of India |
| *Current A/C : 13 96 111 00 00 00 52* | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!


రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.శీలా రవిరాజా

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



## నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు ★

తల్లి గర్భంనుండి బయటకు వచ్చిన బిడ్డను చూచిన వారందరూ ఆ బిడ్డ అలా ఉన్నాడు, ఇలా ఉన్నాడని అనుకొనుట చూస్తుంటాం. ఆ శిశువును ఎంతో జాగ్రత్తగా చూడాలని ఆరాటపడిపోతుంటారు. ఆ శిశువు భవిష్యత్‌లో ఏలోటూ రాకుండుటకే ప్రతీ విషయంలో ఎన్నో ప్రణాళికలు వేస్తుంటారన్నది జగద్విదితం. కాని ఆ శిశువుకి తన తల్లిదండ్రులు ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలియదు. ఆ శిశువు నవ్వుతుంటే ఆ తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతుంటారు. ఆ శిశువు కోరికలను తీర్చుటకై ఎంతో ప్రయాసపడుతుంటారు. తద్వారా వారెంతో ఆనందం పొందుతుంటారు. వారి కోరికలను కూడా వదిలి వారి బిడ్డ కోరికలను తీర్చుటకు ఆరాటపడుతుంటారు. అలాగే భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి కోరికలు అనేకంగా ఉంటాయి. వాటిని పొందుటకు అనేక శ్రమలు పడుతుంటారు. అది పొందకపోతే, పొందిన వాటితోనే జీవితాన్ని గడిపేస్తారు. స్థిరపడి ఒక స్థాయికి వచ్చిన తరువాత వారికి పెళ్ళి, పిల్లలు. ఆ పిల్లలను పెంచుటలో అనేక విధములైన జాగ్రత్తలు. వారిని మంచి స్థితిలో చూడాలని ఆశలు. ఆ పిల్లలు స్థిరపడిన తరువాత వారిమీద ఆధారపడి, ఉన్న కొద్ది జీవితాన్ని జీవించటం. అటూ తరువాత వారికి మరణం సంభవించి ఈ లోకంలో తమ జీవితాన్ని చాలించి వెళ్ళిపోతారు. వారు మరణించిన తరువాత సంతాప సభలు చేస్తూ, కుటుంబ సభ్యులు రెండుమూడు రోజులు గుర్తుంచుకుంటారు. తరువాత ఎవరి పని వారిది. ఇలానే వారి పిల్లలు జీవితంలోనూ జరుగుతుంది. ఇది తరతరాలుగా జరుగుతున్న నిత్య సత్యం. ఇందుకేనా మన జన్మ? తరతరాలుగా ఇలా జీవించటకేనా? అలా ఎన్నటికీ కాకూడదు. శిశువు పుట్టక మునుపు తల్లి గర్భంలో దేవుడే ఆధారం. గాని అనేక బిడ్డలు పెరిగి పెద్దైన తర్వాత జీవించే జీవితంలో 'దేవుడు' అన్న పదానికే చోటులేకుండుట చూస్తుంటాం. అనేకులు దేవున్ని నమ్మిన వారు దేవునిపై ఆధారపడటం అంతగా కన్పడదు. నామకార్థానికే వీరికి దేవుడు. ఇదంతా ఆలోచిస్తే దేవునిపై ఆధారపడుతూ జీవిస్తున్న వారికి కొంత బాధాకరంగానే ఉంటుంది. ఇది చదువుతున్న మీరు కూడా ఆలోచించాలి! జీవితంలో 'దేవుడు' అన్న పదానికి ఎంత విలువుంచారో? ఎంత వరకు ఆధారపడ్డారో? గర్భంనుండి ఎంతో జాగ్రత్తగా బయటకు తీసిన దేవుడు మనలను జీవితాంతం జాగ్రత్తగా చూడరా? గ్రహింపులోపంవల్లే ఈ కొద్ది జీవితాన్ని సార్థకత చేసుకొనుటలో ప్రయాసపడుతుంటారేగాని మన:శాంతిగా బ్రతకుటలో అనేకులు విఫలమౌతున్నారు. ఇది వారి సుఖజీవనానికి వారినే ఉత్తరవాదులు చేస్తుందనుట నిజం కాదంటారా? అవునని చెప్పాలి. ఎంత డబ్బున్నా సుఖంగా జీవిస్తున్నారని చెప్పలేరు. అన్ని ఎదుటే ఉంటాయి. గాని మన:స్ఫూర్తిగా తినలేరు. ఈలోకంలో చరస్థిరాస్తులు ఎన్నున్నా వాటిని అనుభవించే అవకాశం ఉండకపోవుట చూస్తున్నాం. దానికికారణం ఆరోగ్యం లేక మరేదైనా కావచ్చు. ఈలోకంలో చరస్థిరాస్తులకై వెంపర్లాడనివాడు దేవునిలో ఎంతో సంతోషంగా ఎదుగుతుంటాడు. పైన చెప్పుకున్నట్లు అన్నీఉన్నా కూడా ఏమీ అనుభించలేనివారు తమ కున్న చరస్థిరాస్తులను దైవాశీర్వాదంగా చెప్పుకొనుట అనేక సార్లు వింటుంటాం. ఇది ఆశీర్వాదమా?! అన్నీ ఉండి అనుభవించే స్థితి లేకపోతే దానిని దేవుడు ఆశీర్వాదమనలేదు. ఏదీ లేకపోయినా కుటుంబం యావత్తూ ప్రార్థనచేస్తూ సంతోషంగా భోజనం చేయుట ఆశీర్వాదమని దేవడు తన గ్రంథంలో వ్రాయించారు. లోకంలో మన జీవన విధానం ఎలా ఉండాలోనన్నది తెలిపేందుకు అవసరమైన ప్రతీ మాట దేవుడు పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. మనం వాటిని అనుసరిస్తే చాలు. మన బ్రతుకులు ఆనందంగా ఆశీర్వాదకరంగా ఉంటూ లోకస్థులకు మాదిరిగా కన్పడతాయి. ఇది క్రైస్తవులందరూ ఎరుగుట అవశ్యం.

**మీరును మీ దేవుడైన యెహోవా మిమ్మునాశీర్వదించి మీకు కలుగజేసిన మీ కుటుంబములును మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనముచేసి మీ చేతి పనులన్నిటియందు సంతోషింపవలెను.** ★

పై వాక్యంలో వలే ఉండేందుకు ప్రతీవారు ప్రయత్నించాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

## ఎందుకు?! :

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసే మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు.క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసే ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచి 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ప్రకటన గ్రంథము 7

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

## తుయతైర సంఘము :

2.18. ఇది పశ్చిమ టర్కిలో కలదు. పెర్గమునకు సార్దిస్‌నకు మధ్య ఉన్నది. 2:20-21 కాని ఈ సంఘమునందు యెజెబెలు అను స్త్రీ సంఘము పాపము చేయునట్లుగా బోధించుచున్నది. ఇక్కడ వ్రాయబడినయెజెబెలు 1 రాజులు 18,19వ అధ్యాయములలో ఉన్న స్త్రీ కాదు. ఈ స్త్రీ మారు మనుస్సు పొందుట లేదు (2:21). కనుక ఈమె రోగిగా పడకపై ఉండవలసివచ్చును (2:21, యోబు 33:19) మరియు ఆమెతో వ్యభిచంచువారికి శ్రమ (2:22). మరియు ఈమె పిల్లలు చంపబడుదురు (2:23). దేవుడు వానివాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చువాడు (2:23, 1కొరింథీ 3:11-15).

2.23. ప్రకారము విశ్వాసులకు తీర్పు కలదు (గలతీ 6:8, ఎఫెసీ 6:8, ఎఫెసీ 6:', కొలస్సీ 3:24, రోమా 14, 2కొరింథీ 5:10). ఈ తీర్పు సంఘము ఆరోహణమైన తరువాత పరలోకమందు సంభవించునది. అనగా ప్రభువు సంఘములో కూడ ఈ లోకమునకు దిగి వచ్చుటకు ముందు పరలోకమందు సంభవించునది (లూకా 14:14, 1కొరింథీ 9:24-27, రోమా 14:10, 2కొరింథీ 5:10). ఈ తీర్పు విశ్వాసుల యొక్క మంచి చెడు క్రియలను ఆధారముగా చేసికొని విధించబడును (1కొరింథీ 3:11-15, 2కొరింథీ 5:10, రోమా 14, కొలస్సీ 3, మత్తయి 16:27, రోమా 2:6, 2 తిమోతి 4:14). ఒక విశ్వాసి తప్పు చేసిన యెడల ఆ తప్పును సరిగా ఒప్పుకొని విడిచి పెట్టిన యెడల ఆ విశ్వాసి తన మట్టుకు రక్షింపబడును (1కొరింథీ 3:11-15). విశ్వాసులకున్న తీర్పు ఈ క్రింది విధముగా ఉండును.

1. తమ సిద్ధాంతములను బట్టి (రోమా 2:14-16, రోమా 14).
2. ఇతరులతో ఉన్న తమ ప్రవర్తనను బట్టి (మత్తయి 18, రోమా14).
3. తమ శరీరేచ్ఛలను బట్టి (కొలస్సీ 3, రోమా 1,2, 8:1-13,14:1-23).
4. తమ మాటలను బట్టి (మత్తయి 12:32-37, రోమా14).
5. తమ వలన ఇతరులకు కలిగిన హానిని బట్టి అనగా పోరాటములు , వ్యర్థమైన మాటలు బుద్ధి హీనత, మోసగించుట మొదలగునవి (రోమా 1:29-32, 1కొరింథీ 6:9-11, గలతి5:19-21, కొలస్సీ 3, ఎఫెసీ 4:1-32, 5:1-33, రోమా 12:1-21, 14:1-23).
6. తమతమ జీవితములను బట్టి, అనగా మంచి అవకాశములను పోగొట్టుకొనుట, తమ తలాంతులను వ్యర్థపరచుట, ఆత్మీయులుగా జీవించకుండుట మొదలగునవి (రోమా 2:14 -16, హెబ్రీ2:1-4, గలతీ 5:1-26, 6:1-10, కొలస్సీ 3).
7. దైవికమైన వాటిని బట్టి : అనగా వెలుగులో నడువకుండుట, అవిధేయత, తృణీకరించుట, దేవుని ఆత్మ కార్యములకు సహకరించకుండుట మరియు దేవుని ఆత్మకు లోబడకుండుట మొదలగునవి (1కొరింథీ12, రోమా 12, ఎఫెసీ 4:1-32, 5:1-33) 2.26-28 జయ జీవితము జీవించువారికి దేవుడు ఇచ్చు వాగ్దానములను చదువగలము. జయజీవితము జీవించువారు క్రీస్తు ఆధీనమునందు రాజులు గాను యాజకులుగాను నిరంతరము ఉందురనియు మరియు భూమిని పరిపాలించుదురని ఇతర భాగములలో కూడ చదువగలము (1:6, 5:10, 20:4-6, 22:4-5).

2.28. నందు వేకువచుక్క అనగాయేసుక్రీస్తు అయియున్నాడు (22:16, సంఖ్యా 24:16, 17).

### 3వఅధ్యాయము

## సార్దీస్ సంఘము :

3.1. సార్దీస్ పట్టణము స్ముర్న పట్టణమునకు తూర్పున 40 మైళ్ళ దూరమున కలదు. 3.1 మందున్న 7 ఆత్మలు ఒకే పరిశుద్ధాత్ముని సూచించును. పరిశుద్ధాత్ముడు ఒక్కడే (ఎఫెసు 4:4-6). 7 కన్నులు మరియు 7 కొమ్ములు (5:6) కూడ పరిశుద్ధాత్ముని సూచించును. ఇవన్నియు పరిశుద్ధాత్ముని పరిపూర్ణతను మరియు శక్తిని తెలియచేయుచున్నవి (యోహాను 3:34, యెషయా 11:2, 42:1-7, 61:1-2, అపో॥10:38)

3.2. సార్దీస్ సంఘము మారుమనస్సు పొందవలెను. ఇట్లు ఇతర సంఘములు కూడ మారుమనుస్సు పొందవలెనని దేవుడు తెలియచేసాడు (3:19, 2:5, 2:16, 21, 22).

**(8వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు(లేటు) బాటలో...

# మా పయణం!






పాస్టర్ రాయ్ థియోఫిలస్

హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్‌లో రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు (లేటు) వద్ద ఉంటూ తర్ఫీదునొందానన్నారు పాస్టర్ రాయ్ థియోఫిలస్. ఈసారి ఉత్తరాదిన పర్యటించి ప్రార్థన చేసామన్నారు. ఆ వివరాలు క్రిందున్నాయి.

**ఉత్తర భారతదేశంలో ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో సుమారు 11 పట్టణాల్లో ప్రార్థనలు చేసారు. సుమారు 6వేల కి.మీ.ల ప్రయాణాన్నివారు కేవలం 13 రోజుల్లో ముగించారని చెప్పుకొచ్చారు. ఈ ప్రార్థనల్లో పాల్గొన్న బృందంలో పాస్టర్ రాయ్ థియోఫిలస్‌తోబాటు, ఎ.డేవిడ్ రాజు, ఎ.ఎఫ్రాయిూము, డి.ఎలీషా, జి.జేమ్స్, కె.సామ్యూల్, పాస్టర్లతోబాటు జి.సలోమి, వి.జాన్‌మేరి, కె.భారతి, మమత, కెజియా సుందరమణి తదితర సేవకురాండ్రులున్నారు.**

# మరణం నుండి జీవంలోకి!



పి.ఇమ్మానుయేల్

**పు**ట్టిన ప్రతిమానవుడు ఎదో ఒకరోజు మరణించక తప్పదనేది అందరికీ తెలిసిన ఒక గొప్ప సత్యం. అయితే ఈ మరణం ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు. మరణమంటే భయపడుతూ, మరణాన్ని ఇష్టపడని ఈలోకాన్ని... జీవమును గూర్చిన ఒక గొప్ప నిరీక్షణ ద్వారా మరణంలోనుండి జీవములోనికి నడిపించుటకు యేసు ప్రభువు ఈ లోకానికి వచ్చాడు. ప్రభువును వెంబడించిన శిష్యులలో ఒకడైన యోహాను తాను వ్రాసిన సువార్తలోని 21 అధ్యాయములలో ప్రతి అధ్యాయములోనూ ప్రభువుతో తనకున్న సంబంధమును బట్టి ఆయన దైవత్వమును గూర్చి తెలియజేశాడు. ఇంతేగాక దేవుని కుమారునిగా ఈ లోకమునకు వచ్చిన యేసు సంపూర్ణముగా మానవుడు, సంపూర్ణముగా దేవుడని తెలియజేశాడు.

యేసు తాను ఎక్కువగా ప్రేమించిన లాజరు మరణవార్త విన్నప్పుడు లాజరు నిద్రించుచున్నాడు అని శిష్యులతో చెప్పాడు. మరణము నిద్రగా, నిత్య విశ్రాంతిగా మార్చినవాడు యేసు మాత్రమే. దీని భావం మరణించినవాడు లేవడు గాని నిద్రించినవాడు లేస్తాడు అని. అంటే జీవముగల యేసు తన నోటిమాటతో జీవమును కలుగజేయుటకును, దానిని తీసివేయుటకును అధికారము కలిగిన వాడని గ్రహించుచున్నాము. ప్రపంచమంతా మరణమును గూర్చి, దాని అనంతరం జరిగే పరిణామమును గూర్చి రకరకాలుగా ఆలోచిస్తూ భయపడుతూ ఉండగా... పరిశుద్ధ బైబిలు గ్రంథములో ప్రభువు ఈ రీతిగా చెప్పడంవల్ల లోకానికి ఒక గొప్ప శాంతి, సమాధానం కలిగింది. ఆయనేమన్నాడంటే.. 'నేనే మార్గమును, సత్యమును, జీవమును నాద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు". స్వర్గానికి యేసే మార్గం. మనుక యేసును విశ్వసించినవారు మరణంలోనుండి జీవములోనికి ప్రవేశించినవారే – యేసుప్రభువు లాజరు సమాధి దగ్గర దు:ఖముతో క్రుంగిపోయిన మార్తను చూసి నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూతువని నేను నీతో చెప్పలేదా అన్నారు. మన విశ్వాసమును బట్టి ప్రభువుతో జీవించి మరణించినవారు పరలోకంలో ప్రభువు మహిమను చూస్తారు. ఈ ధన్యత లోకంలో యేసునందు విశ్వాసముంచిన వారికి మాత్రమే దొరికింది. అందువలన పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో ప్రభువునందు మృతులైనవారు ధన్యులని వ్రాయబడినది.

ప్రభువును వెంబడించిన శిష్యులు ఆయన ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయిన తరువాత వాళ్ళ పరిస్థితి ఏమగునో అని ఆలోచిస్తూ దిగులు చెందుతున్న సమయంలో ప్రభువు ఓ మాట చెప్పారు. "మీ హృదయములను కలవరపడనియ్యకుడి". దేవునియందు విశ్వాసముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు. లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్ములను తీసికొని పోవుదును". ఇది ఎంత గొప్ప ఆధిక్యత. పాపులను పరిశుద్ధులుగా చేసి, పరిశుద్ధుడైన దేవుడు ఆయన మనలను ఆయన ప్రక్కనే ఉంచుకొనుటకు మనకు నివాసములు ఏర్పాటుచేసి, వచ్చి తీసుకొని వెళతానని చెప్పడం క్రైస్తవ విశ్వాసానికి ఒక గొప్ప పునాది. ప్రభువైన యేసు లాజరు మరణాన్ని గూర్చి మాట్లాడినప్పుడు ఆయన పలికిన ఈ మాటలు చాలా ఆశ్చర్యకరమైనవి. "నేనే పునరుత్థానమును జీవమునై యున్నాను. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు ఎన్నటికీ చనిపోడు. ఈ మాట ఏమిటని ఆశ్చర్యపోతున్నారా? బ్రతికి ఆయనయందు విశ్వాసముంచువారు ఎన్నటికీ చనిపోరు అని ఎందుకు వ్రాసారు? క్రీస్తు ప్రభువును విశ్వసించి ఆనందంగా ఆయన ఇచ్చిన ఆశీర్వాదాలను అనుభవిస్తూ శాంతి సమాధానంతో ఈలోకంలో జీవిస్తారా. ఈ జీవిత యాత్ర ముగిసిన తరువాత పరలోకంలో సదాకాలం ప్రభువుతో జీవిస్తారు. అందుచేత వారికి ఎక్కడా మరణం లేదు. ఇది ఎంతగొప్ప అదృష్టం.

ఈ అంతులేని సృష్టి వెనుక ఒక అనంతమైన, అదృశ్యమైన, నిత్యమైన సర్వవ్యాప్తమైన, సర్వశక్తిగల ఒక సృష్టికర్త, సర్వశ్రేష్టుడు, సర్వాధికారి, సర్వజ్ఞుడు, సంరక్షకుడు, సర్వలోకపరిపాలకుడు, ఉండి ఉండాలన్నది జ్ఞానముగల ప్రతి మానవుని మస్తిష్కములో నిత్యమూ మెదిలే ప్రశ్న – అంతేకాదు, వీటన్నిటికీ మించిన అపారమైన, అవధులులేని, జాలి, కనికరము, ప్రేమ కలిగిన ఒక పిత్రుడు, విమోచకుడు, ఈ ప్రపంచమునుగడకు అనివార్యమన్న భావన ప్రతి మత విశ్వాసానికి పునాది వంటిది. క్రీస్తు ప్రభువు చూపినది మతం కాదు. మార్గము మాత్రమే.

మానవుడు సత్యాన్వేషి. "నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నానని" పుడమి పైచాటి చెప్పిన సమస్తమైన ఘనత మహిమ ప్రభావములుగల క్రీస్తు ప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించి విశ్వసించిన ప్రతి ఒక్కరు రక్షింపబడతారు. నిత్యజీవానికి వారసులౌతారు. ప్రతి క్రైస్తవ విశ్వాసిపై ప్రభువు ఉంచిన కృపావరం, సంకల్పమూ సువార్తను ప్రకటించడమే.

సేవకై పరుగేపరుగు...
ఆ పరుగులోనే తనవంతు సేవను తుదముట్టించుకున్న వైనం...
8 ఏండ్లయినా.. ఆ పరుగు ఆగలేదు.. సాగుతూనే ఉంది...
దాన్ని కొనసాగించేట్లు అనేకమందిని సిద్ధపరిచిన నైజం...
'అన్నిటికన్న ప్రార్థన మిన్న' అంటూ కడవరకూ సేవలోనే ఉన్న...

రెవ.డా.ఈలి మెషక్ జార్జిరాజు సేవ...



# చిరస్మరణీయం!

ప్రార్థనకు ప్రాముఖ్యతనిస్తూ వాక్యాన్ని వెదజల్లుటలో విశాఖనుంచి జిల్లాలు.. రాష్ట్రాలు.. దేశాలు దాటాయి రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు సేవాపరిచర్య సాక్ష్యాలు. ఇది ఆయన్ని తరాలవరకు గుర్తుచేయక తప్పదన్న సాక్ష్యం కలిగున్న రెవ.డా.ఈలి జార్జిరాజు చేసిన సేవ చిరస్మరణీయం అంటుంటారు వారిని దగ్గరగా ఎరిగినవారు. అందు ముఖ్యులు.. 'క్రైస్ట్స్ కేర్ ఎన్ క్యూర్' మినిస్ట్రీస్ అధినేత బిషప్ ఎం.మోహనరావు ఒకరైతే, రెవ.డా.నక్కాకృపారావు, రెవ.డా.ఎం.ఆర్.జేమ్స్, రెవ.డా.ఎం.ఆర్.మోహనరావు లాంటివారెందరో విశాఖలో ఉన్నారు.

రెవ.డా.సువార్తరాజు (సామర్లకోట)కు స్వయాన చిన్నాయన అవుతారు జార్జిరాజు. ఇక రాష్ట్రాలు, దేశాలు దాటి ఆయన సేవలను దగ్గరగా చూసి మాదిరిగా చేసుకున్నవారి సంఖ్య చాలా ఉందన్న సాక్ష్యం పొందారు రెవ.డా.ఈ.ఎం.జార్జిరాజు.





రెవ.డా.జాన్ సుధాకర్, మెర్సీజాన్ దంపతులు

## ప్రోత్సహించుట.. సహకరించుట.. ఆయన నైజం!

తానూ సేవ చేస్తున్నా.. వచ్చిందంతా తనకే చెందాలన్న భావన ఏకోశానా లేనివారు జార్జిరాజు. తన యొద్దకు ప్రభు పరిచర్య అంటూ ఎవరొచ్చినా వారి పరిచర్య కొరకై ముందుగా ప్రార్థించేవారు. ఆపై వారికి సరిపడినంత సొమ్ము ఇచ్చి బలంగా సేవ చేయండి అని ప్రోత్సహించి పంపేగుణం నేడున్న అనేకమంది సేవకులకు మాదిరి కావాలని కోరుతున్నవారెందరో విశాఖలో కనబడుతుంటారు. అటువంటి సేవకులెందరో లేవాలి అన్న సాక్ష్యం పొందారు జార్జిరాజు. ఇలా చెప్పుకుంటూపోతే అదో పుస్తకమే కాగలదు. అందుకే ఆయన నిద్రించి 8ఏండ్లయినా ఆయన జ్ఞాపకార్థం జరిపే కూటముల్లో ప్రతియేటా నూతన సంగతులు బయల్పడుతూనే ఉన్నాయి.

ఆయనున్నప్పటివలే.. సేవ కొనసాగుతుందంటే అందుక్కారణం - వారి అల్లుడు రెవ.డా.జాన్ సుధాకర్, కుమార్తె మెర్సీజాన్ దంపతులు. తండ్రికి తగ్గట్లే తనయ సేవను కొనసాగించుట ఇక్కడాచూడగలం. తండ్రివలే సేవకులకు, సహకరించుటలో శ్రీమతి మెర్సీజాన్ ముందుకెళ్తుంటారు. ఇచ్చుటలో వెనుదీయరామె. అందుకేమాత్రం అడ్డుచెప్పని భర్త రెవ.డా.జాన్ సుధాకర్. స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగం చేస్తూ.. కాపరిగా సంఘాన్ని నడుపుతున్న విధానం ఎన్నదగిందని వీరితో ఎవరైనా అంటే.. అది కేవలం మా మామయ్య రెవ.డా.ఈ.యం.జార్జిరాజు నేర్పిన, చూపిన మాదిరి అంటూ ఎంతో వినయంగా చెబుతారాయన.

'అన్నిటికన్న ప్రార్థన మిన్న' అన్నపాటను ఎంతో ఇష్టపడేవారు జార్జిరాజు. తన చివరి రోజునా ఆ పాటను సంఘంలో పాడారు. ఆయన పాట పాడుటేకాదు.. దాని భావాన్ని విడమర్చి చెప్పేవారు. అలా నాడిక్కడ ఆరాధన ముగించుకొని వేరే ప్రాంతానికి సేవకై పరుగెడుతూ.. ఆ ప్రయాణంలోనే తన పరుగు తుదముట్టించుకుని, తనవంతు చేయాల్సిన సేవను పూర్తిచేసిన మా కాపరి రెవ.డా.ఈలి మెషక్ జార్జిరాజు ధన్యులయ్యా అంటారు హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ సంఘస్తులు.



రెవ.డా.ఈ.యం.జార్జిరాజు సహధర్మచారిణి శ్రీమతి మేరీజార్జి తన భర్త విడచివెళ్ళిన సేవకోసం.. సంఘాన్ని సందర్శించేవారి కోసం ప్రార్థిస్తుంటారు. 'పరుగుల రాజు' అన్న పేరు గడించిన రెవ.డా.ఈ.యం.జార్జిరాజు సేవలకు నిలువెత్తు అనుభవంగా ఆమె సంఘానికి కనబడతారు. వారికోసం సంఘాభివృద్ధి కోసం వారెల్లప్పుడూ ప్రార్థనలే కోరుతారు. ఆ ప్రార్థనలే మా సేవకో బలం అంటారు ఆ కుటుంబీకులు.

---



రెవ.ఎం.ఆర్.మోహనరావు

<u>మే 30, విశాఖపట్నం :</u> రెవ.ఈ.యం.జార్జిరాజు జ్ఞాపకార్థ కూటమిలో ప్రసంగించేందుకు విచ్చేసిన రెవ.ఎం.ఆర్.మోహనరావు మాట్లాడుతూ.. ఆయన ఓ 1గం॥ మాట్లాడితే అందు 55ని॥లు వాక్య సంబంధంగానే ఉండేదన్నారు. అలాగే ఎవర్నైనా ఏకవచనంతో పిలిచే అలవాటు ఆయనకు లేదు. అందర్నీ గౌరవంతో మీరు అనే సంబోధించే పెద్దమనసున్న పెద్దలు మన జార్జిరాజు అన్న సాక్ష్యం పొందారు. అలా అనేకరకాలుగా రెవ.డా.ఈ.యం.జార్జిరాజు సేవలను మరోసారి సంఘానికి గుర్తుచేస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు రెవ.డా.ఎం.ఆర్.మోహనరావు.



పాస్టర్ రాయ్ థియోఫిలస్



పాస్టర్ రాయ్ థియోఫిలస్ మాట్లాడుతూ.. మా చిన్నాన్నగారు అనంటూ వెంటనే క్షమించండని, ఆ తర్వాత వెంటనే మాకు మాదిరి చూపిన దైవజనులు అని చెప్పారు. ఆయన నాకు చిన్నాన్న అయినా, దేవుని సేవకులుగానే ఆయన్ని పిలవడం నాకెంతో సంతోషాన్నిస్తుందన్నారు.

నేడు ఈ కూటమికి హాజరవకముందు అనేక రాష్ట్రాలు వెళ్లి ఆ యా రాష్ట్రాల్లో సేవ విస్తరించులాగున ప్రార్థనలు చేసొచ్చామన్నారు. ఆ యా ప్రాంతాల్లో ఏ ప్రాంతాన్ని దర్శించడమైనా.. షాపింగ్‌లు చేయడమైన మేము చేయలేదన్నారు. కేవలం ఆ యా రాష్ట్రాల్లో కాలు పెట్టగానే దేవుడు నడిపించిన సంఘాలకు వెళ్లి ప్రార్థించి మరో రాష్ట్రానికి బయల్దేరేవారమన్నారు. ఇది మాకు మా చిన్నాన్న రెవ.డా.ఈలి జార్జిరాజు నేర్పిన.. చూపిన మాదిరి అన్నారు రెవ.రాయ్‌థియోఫిలస్.

**తల్లిదండ్రులను సన్మానించమన్న దేవుని మాట నెరవేర్చన్నట్లు ప్రతియేటా మే 30వ తేదీన రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు గారి వర్ధంతిని, ఆయన బాప్తిస్మం తీసుకున్న రోజు సెప్టెంబర్ 19వ, తేదీన సువార్త సభలతోబాటు జయంతిని తప్పక జరుపుతున్నారు మా సంఘ కాపరి రెవ.డా.జాన్ సుధాకర్, మెర్సీజాన్ దంపతులు. ఆ విధంగా మాకందరికీ ఓ మాదిరి చూపుతూ.. దేవునిలో మమ్మల్ని సాకుతున్న మా సంఘకాపరి రెవ.డా.జాన్ సుధాకర్, మెర్సీజాన్ దంపతులు సేవలో మరెందరికో మాదిరికావాలన్నది మా ప్రార్థన. - హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ (విశాఖపట్న) సంఘపెద్దలు, విశ్వాసులు.**

# ఉప్పు వేయబడిన జీవితము



బిషప్.ఎం.ఎ.పాల్

యెరికో పట్టణపు వారు ఆ పట్టణపు నీళ్లు మంచివి కావని, భూమియు నిస్సార మైనదని ఎలీషాతో చెప్పగా – ఆయన క్రొత్త పాత్రలో ఉప్పువేసి నా యొద్దకు తీసుకొని రండని వారితో చెప్పెను. వారు దాని తీసుకొని రాగా అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పువేసి – యెహెూవా సెలవిచ్చునదేమనగా **– ఆ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును, భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఆ నీరు మంచిదైయుండెను.** 2 రాజులు 2:19–22

యెరికో శపించబడిన పట్టణము. అది లోకం దృష్టిలో అందమైన పట్టణము. దాని ప్రాకారముల పునాదులు 30 అడుగులు లోతుగా వేయబడినవి. ఇశ్రాయేలీయులు **'దేవునిని స్తుతిస్తూ'** ఏడు దినములు ఆ పట్టణము చుట్టూ తిరిగినప్పుడు ఏ ఆయుధము ప్రయోగించకుండానే ప్రాకారములు కూలిపోయినవి: వారు ఆ పట్టణమును కాల్చివేసారు. **"స్తుతిలో అంత శక్తి ఉన్నది".** స్తుతించువారి యెదుట సాతానుడు, అతని అనుచరులు నిలువలేరు. దేవుని పిల్లలకు అవరోధముగా ఉన్న ఆ పట్టణము నిర్మూలమైపోయినది.

ఒక వ్యక్తి యొక్క ప్రవృత్తి అతని ఉన్నతిని నిర్ణయిస్తుంది (Attitude determines Altitude). దేవునిని స్తుతించుట ప్రవృత్తిగా గల వ్యక్తి హెచ్చింపబడతాడు. **"నన్ను ఘనపరచువానిని నేను ఘనపరుస్తాను"** (1 సమూయేలు 2:31). **"స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు గనుక నా రక్షణ అతనికి చూపించెదను"** (కీర్తనలు 50:23). స్తుతించువారు దేవుని కాపుదలను అనునిత్యము అనుభవిస్తారు. దావీదు **"నేను ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను" అని** (కీర్తనలు 53:6) చెప్పుచున్నాడు. "స్తుతించు' ప్రవృత్తి గొర్రెల కాపరియైన దావీదును, మహారాజు స్థాయికి హెచ్చించింది. ఇది స్తుతిలోని ఆశీర్వాదము.

ఎలీషా ఒక భూస్వామ్య కుటుంబానికి చెందిన యవ్వనుడు. దైవజనుడైన ఏలియా తనను వెంబండించమని చెప్పినపుడు అతడు హృదయపూర్వకంగా వెంబడించాడు. ఏలీయా కలిగియున్న దేవుని అభిషేకాన్ని తాను కలిగియుండాలని కోరుచున్నాడు. అందుకు గుర్తుగా ఏలీయా దుప్పటి తనమీద పడాలని ఆశపడ్డాడు. **"ఆశగల ప్రాణాన్ని తృప్తిపరిచే దేవుడు"** అగ్నిరథములలో ఏలీయా పరమునకు వెళ్ళు చున్నప్పుడు అతని దుప్పటి ఎలీషాపై పడినది. దేవుని ఆత్మ కార్యాలు ఏలీయా కంటే ఎలీషా సేవాజీవతంలో రెట్టింపు జరిగాయి. ఎలీషా దేనికొరకు ఆశపడ్డాడు? తన గురువైన ఏలీయా మీదనున్న దేవుని శక్తికొరకు; మరి మీరు దేనికొరకు అశపడుచున్నారు? ఈ లోక ఐశ్వర్యము పొందుటయే మీ హృదయాలోచనైతే అది ఎప్పుడైనా రెక్కలు ధరించి ఎగిరిపోవచ్చు. ఆత్మ ఫలములు ఫలించుట మీ వాంఛయైతే, అవి చివరివరకు మీలో ఫలించి, మీకు నిత్యజీవాన్ని అనుగ్రహిస్తాయి.

దైవజనుడైన ఎలీషాను యెరికో పట్టణపువారు— ఏలినవాడా! అని సంబోధిస్తున్నారు. ఇది దైవజనుని పట్ల వారికున్న గౌరవానికి సాదృశ్యం. ఈ దినాలలో సేవచేస్తున్న కొందరు దేవునికి బదులుగా మనుష్యులను ఘనపరుస్తూ సాగిపోవుట వలన **"సమాజములో గౌరవాన్ని"** కోల్పోతున్నారు. ప్రజలు ఎలీషాను గౌరవించుటకు కారణమేమి? అతడు మనుష్యల (రాజుల) ను సంతోషపెట్టుటకు ప్రయత్నించక, దేవునిని మాత్రమే ఘనపరిచినందువలన; తన జీవితాన్ని దేవునికి సజీవయాగముగా సమర్పించుకోవటం వలన; ఈ లోక మర్యాదను అనుసరింపకపోవుట వలననే. దేవునిని సంతోసపెట్టువారైతే మిమ్మును బట్టి దేవుడు ఆనందిస్తాడు; అన్యజనులు సయితం మిమ్మును గౌరవిస్తారు.

యెరికో పట్టణపు నీరు చెడిపోయి ఉన్నదని, భూమి నిస్సారమైనదని ప్రజలు ఎలీషాతో చెప్పారు. దీనివలన ప్రజలు ఎంతో వేదన చెందుతున్నారు. ఈ పట్టణము శపింపబడిన అనుభవాలలో కొనసాగుటకు గల కారణమేమి? **"సత్యమును, కనికరమును, దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట వలన దేశము ప్రలాపించుచున్నది; దాని పశువులును, ఆకాశ పక్షులును, కాపురస్తులందరును క్షీణించుచున్నారు"** (హెూషేయ 3:1–3). పాపము ఆ పట్టణపు అపవిత్రతకు హేతువైంది. అంతట ఎలీషా వారితో – ఒక క్రొత్తపాత్రను తెమ్మని చెప్పుటను గమనించగలము. 'క్రొత్తపాత్ర' శుద్ధీకరించబడిన హృదయమును తెలియజేస్తుంది. పాపపు స్వభావముతో నింపబడిన హృదయమును ప్రభువైన యేసుక్రీస్తు రక్తం మాత్రమే పవిత్రపరచగలదు.

ప్రభువైన యేసుక్రీస్తు – **"మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు"** (మత్తయి 5:13) అన్నారు. ఉప్పు వేయబడిన జీవితము ఎలా ఉంటుంది?

<u>ఉప్పు తన స్వీయ లక్షణాన్ని కోల్పోతుంది:</u>

**"ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను"** (2 కొరిథి 5:17). యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి దేవుని వాక్యముతో (ఉప్పుతో) నింపబడినప్పుడు అతడు క్రీస్తును ప్రతిబింబింపజేయగలడు; అప్పటివరకు అతనిలో ఉన్న అహంకారము, గర్వము, స్వార్థము, అసూయ, ద్వేషము మొ॥గు శరీరకార్యాలు నశించిపోతాయి. అతడు నూతన సృష్టిగా మారి సమాజములో ఇతరులకు తన జీవితం ద్వారా క్రీస్తును ప్రత్యక్షపరచగలడు. ఇంకనూ స్వచిత్తము ఒక వ్యక్తిలో క్రియ చేస్తూ ఉంటే అతడు ఉప్పువేయబడిన (క్రీస్తును కలిగిన) జీవితము కలిగినవాడు కాదు అని గ్రహించవచ్చు. దైవజనుడైన పౌలు దమస్కు మార్గములో క్రీస్తును ఎదుర్కొన్నప్పుడు అతనిలో ఉన్న గర్వము, అహంకారము, ప్రేమహీనత, ద్వేషము హరించిపోయాయి. తాను ద్వేషించిన **"యేసు"** ను **దేవుని కుమారుడని** అనేక ప్రాంతంములలో సాక్ష్యమిచ్చాడు.

<u>ఉప్పు రుచినిస్తుంది:</u>

**క్రొత్త పాత్రలో ఉప్పు తీసుకొనివచ్చి, ఆ నీటి ఊటలో వేయగా నీరు మంచిదైపోయి, భూమి సారము కలిగినదిగా మారెను (2 రాజులు 2:22).** పాపపు ఊబిలో ఉన్నవారు శాపగ్రస్తమైన జీవితాన్ని గడుపుతూ ఉంటారు. వారి ప్రవర్తన అంతయూ అపవిత్రతో నిండియుంటుంది. అలాంటివారు దేవునితోను మానవులతోను సమాధానముగా ఉండలేరు. వారు స్వార్థపరులుగాను, అహంకార స్వభావమును కలిగిన వారుగాను ఉంటారు. అలాంటి వారి జీవతములు వాక్యమయున్న క్రీస్తుతో నింపబడినపుడు అది రుచికరమైన జీవితము అవుతుంది. వారి సాక్ష్యము పరిమళిస్తుంది.

దైవజనుడు చెడిపోయిన ఆ ఉటలో ఎప్పుడైతే ఉప్పు వేసాడో, ఆ నీరు రుచికరముగా మారినది. ప్రజలు అందరూ సంతోషించారు. భూమి సస్య శ్యామలమయింది. ఉప్పు – నీటిని రుచికరముగా మార్చినది. ప్రతి వంటకములోను తగుమాత్రం ఉప్పువేస్తేనే రుచిగా ఉంటుందని అందరికీ తెలుసు. ఉప్పులేని వంటకం రుచినివ్వదు కదా! అలాగే దేవుని వాక్యమైయున్న క్రీస్తు (ఉప్పు) ఒక వ్యక్తి జీవితంలో ప్రవేశించినపుడు అతడు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటాడు; కారణం మోసకరమైన అతని హృదయమును క్రీస్తు శుద్ధిచేసినందు వలననే. యేసుక్రీస్తు ఎవరి జీవతంలో ప్రవేశిస్తాడో వారిజీవితం ఫలభరితంగా ఉంటుంది. వారు నశించబోవు లోకానికి దీవెనకరముగా ఉంటారు.

<u>ఉప్పు నిరుపయోగమైన దానిని ప్రయోజనకరముగా చేస్తుంది:</u>

**మీ సంభాషన ఉప్పు వేసినట్లు కృపాసహితముగా ఉండాలి (కొలస్సీ 4:6).** ఈ దినాలలో యేసు ప్రభువును విశ్వసించిన వారి మాటలు, ఆలోచనలు, దర్శనములు ఆయనను మహిమ పరచునట్లు లేకపోవుట శోచనీయం. దేవుని వాక్యముతో మీ హృదయము నింపబడియుంటే మీ ప్రవర్తన, మీ తలంపులు, మీ సంభాషణ దేవుని వాక్యానుసారమైనదిగాను, అనేకులకు ఆదర్శముగాను ఉంటాయి.

ఉప్పు వేయబడిన జీవితము ఇతరుల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఉప్పులేని జీవితం ఇతరులను పాడుచెస్తుంది. మీ సాక్ష్యము సమాజాన్ని ప్రభావితము చేయలేకపోతే, నిస్సారమైన ఉప్పువలె మీరు త్రొక్కివేయబడతారు. అలాంటి దుస్థితి క్రైస్తవులమని చెప్పుకుంటున్నవారికి కలుగకూడదని నా ప్రార్థన.

పెంతెకొస్తు పండుగ దినాన పరిశుద్ధాత్మ దేవుడు మేడగదిలో ఉన్నవారిని దర్శించినపుడు వారు క్రొత్త భాషలు మాట్లాడారు. జీవజలములు వారిలోనుండి ప్రవహించగా 3 వేల జీవితాలకు క్షేమాభివృద్ధి కలిగింది.

<u>ఉప్పు భద్రపరుస్తుంది:</u>

**క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1).** ఉప్పు ఒక పదార్థమును నిల్వ చేయుటకు దోహదపడుతుంది. ఈజిప్టు లాంటి దేశాలలో మృతదేహాలను (మమ్మీ) భద్రపరచడానికి వాడే పదార్థాలలో ఉప్పు ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. నశించిపోయే మానవాళిని క్రీస్తు ఆయన కృపలో భద్రపరుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము కాగా, క్రీస్తును కలిగియున్నవారు నిత్యజీవానికి వారసులవుతారు. క్రీస్తు వారిని అంతం వరకు భద్రపరుస్తాడు. ఆయనకు అప్పగించబడిన దానిని అంతము వరకు కాపాడుటకు శక్తి గలవాడు **(2 తిమోతి 1:12).**

ప్రియులారా! లోకానికి ఉప్పయియున్న మీరు ఆత్మలభారంతో పరుగెత్తాలి. అప్పుడు మీ ప్రయాస, మీ ప్రవేశము వ్యర్థము కాదు. మీ జీవితం రుచికరమైనదిగా, స్వబుద్ధిని ఆధారము చేసికొననిదిగా, నశించిపోతున్న వారిని ప్రభువైన యేసుక్రీస్తు వైపు నడిపించేదిగా, ఇతరులకు క్షేమాభివృద్ధిని కలిగించునదిగా ఉండాలని నా ఆకాంక్ష. దేవుడు మిమ్ములను దీవించును గాక!

# విశ్వాసిని ఉత్తేజపరిచేందుకే ప్రతికూలతలు సృష్టిస్తాడు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

**పక్షిరాజైన డేగ జీవితం చాలా విలక్షణమైనది. అది తన గూటిని అత్యున్నతమైన ప్రదేశంలో కట్టుకొంటుంది. మిగిలిన పక్షులన్నీ తుఫానుకు భయపడి దాక్కుంటే అది మాత్రం దాన్ని స్వాగతిస్తుంది. అంతేకాదు, తుఫాను కేంద్రంలోకి దూసుకుపోయి ఉధృతంగా వీస్తున్న గాలుల్ని ఆసరాగా చేసుకుని అంత వరకూ తాను చేరుకోలేనంత ఎత్తుకు చేరుకుని అక్కడ స్వేచ్ఛగా విహరించి తన జీవన సాఫల్యాన్ని, సార్థకతనూ అనుభవిస్తుంది.**

**విశ్వాసి జీవితమూ అలాంటిదే. కష్టాలు, కన్నీళ్లు సమస్యలు అందరినీ భయపెట్టే తుఫానులు, కాని అవి విశ్వాసికి మాత్రం అత్యున్నతమైన ఆత్మీయ జీవన ప్రమాణాలను అందుకోవడానికి ఉపకరించే సాధనాలు. ఆ ప్రక్రియలోనే విశ్వాసి పదిమందికీ ఆశీర్వాదంగా, దేవునికి మహిమకరంగా మారుతాడు. ఏలియా ప్రవక్త జీవితంలో అదే జరిగింది. ఎటు చూసినా ప్రతికూల పవనాలే వీస్తున్న పరిస్థితుల్లో అతని విశ్వాసం ద్వారా దేవుడు బహుగా మహిమపర్చబడ్డాడు. దుర్భరమైన కరువు విలయ తాండవం చేస్తుండగా, దుర్మార్గుడైన అహాబు రాజు పాలనలో దేశప్రజలంతా ఆత్మీయంగా పూర్తిగా పతనమై నిజదేవుణ్ణి విస్మరించి బయలు దేవుని ఆరాధించే మత్తులో ఉన్న కాలమది. వ్యక్తిగతంగా విశ్వాసాన్ని కాపాడుకోవడమే కష్టంగా ఉన్న ఆ పరిస్థితుల్లో ఏలియా దేవుని కోసం ఒంటరిగా పోరాడాడు. అయితే అంతటి దుర్మార్గతను తాను ఒంటరిగా ఎదుర్కోగలనా? అన్న భావన అతన్నెపుడూ కృంగదీయలేదు. ఎందుకంటే దేవుని పక్షంగా నిలబడిన వాడు ఒక్కడే అయినా అతడు మహా సైన్యంతో సమానమన్న వాస్తవాన్ని అతను ఎరిగినవాడు. అందుకే చేతనైతే మీ విశ్వాసాన్ని బహిరంగంగా నిరూపించుకొండంటూ అబద్ధ ప్రవక్తల్ని సవాలు చేశాడు. వేలల్లో ఉన్న బయలుదేవుని అనుచరులంతా అందుకు ప్రయత్నించి ఘోరంగా విఫలమైనచోటే ఏలియా ప్రవక్త తానొక్కడే ఆకాశంవైపు కన్నులెత్తి, యెహోవా దేవునికి ప్రార్థన చేసి, కర్మెలు పర్వతం పైన తాను కట్టిన బలిపీఠం మీద అగ్ని కురిపించాడు. తన విశ్వాసయాగం ద్వారా కపట ప్రవక్తలందరినీ మట్టి కరిపించాడు (1 రాజులు 18:36,37).**

**ప్రతి విశ్వాసిలోనూ అంతర్గతంగా ఒక పోరాట వీరుడుంటాడు. అతణ్ణి ఉత్తేజపరచేందుకే దేవుడు ప్రతికూలతలను సృష్టిస్తాడు. ఆయనదైన సంఘంలో దుర్మార్గత, దుర్నీతి, దౌర్జన్యం పెచ్చరిల్లినపుడు దానిని విశ్వాసులు కాక మరెవరు ఎదుర్కొంటారు? విశ్వాసులను యుద్ధోన్ముఖుల్ని చేయడానికి దేవుడు అనుసరించే విధానమిది. దేవుని సంకల్పాలను, మహిమను కూడ దొంగిలించే కపట ప్రవక్తలు సేవకులు సంఘంలో వేలాదిమంది ఉన్నా వారందరికీ ఏలియాలాంటి ప్రవక్త ఒక్కడే బుద్ధి చెప్పగలడు.**

**పక్షిరాజైన డేగ ముందుగా అడుగు భాగంలో రాళ్ళు, ముళ్ళు పేర్చి వాటిపైన మెత్తని ఈకల్ని పొరలు పొరలుగా అమర్చిన తన వెచ్చని గూటిలో గుడ్లుపెట్టి పిల్లల్ని పొదుగుతుంది. అయితే గూడి మెత్తదనానికి, సౌఖ్యానికి అలవాటు పడ్డ పిల్లలు రెక్కలొచ్చినా ఎగరడానికి ఇష్టపడని దశలో డేగ ఒక్కొక్కటిగా ఈ ఈకలన్నింటినీ తానే లాగి కొంద పారేస్తుంది. ఆ దశలో గూటిలో ఇక రాళ్ళు, ముళ్ళపై ఉండలేని డేగ పిల్లలు విధిలేక ఎగరడం ప్రారంభిస్తాయి. దేవుడు కూడ తన పిల్లలు విశ్వాసంతో ఉన్న స్థాయిలో ఎగరాలని ఆశించే ప్రతికూలతలను ఏర్పర్చుతాడు. ఆ క్రమంలోనే ఏలియాలు తయారవుతారు. ఆ ఏలియాలే దేవుని నామానికి మహిమ తెస్తారు. ఇది చారిత్రక, దైవిక సత్యం.**

**డా.జాయ్ చెరియన్ (ఫౌండర్ : యు.పి.ఎఫ్. హైద్రాబాద్) రచించిన 'హృదయపరీక్ష' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను పాఠకులకు అందించాము. ఇప్పట్నుంచి వారు వ్రాసిన '1000 దేవుని వాగ్ధానములు' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను అందిస్తున్నాం. చదవండి.. మీ స్పందనలూ తెలపండి. విశ్వాసులు బలపడేందుకు ఈ ఆర్టికల్స్ తోడ్పడగలవని భావిస్తున్నాం. డా. జాయ్‌చెరియన్ గారు 'క్రైస్తవనాడు'కు అందిస్తున్న ప్రార్థనా సహకారములను బట్టి ఈ సందర్భానా వారికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం**

**- బ్రదర్ వైకెయార్ కుటుంబం, తెలుగు రాష్ట్రాలు.**



**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

# 1. నీవు బహూ ప్రియుడవు, నీకు శుభమవును గాక

**- దానియేలు 10:19**

**"నీవు బహూ ప్రియుడవు, భయపడకుము, నీకు శుభమవును గాక"** – దానియేలు 10:19

'శుభము' అనగా కీడుకు వ్యతిరేక పదము. దేవుని వెయ్యి వాగ్దానములు ధ్యానించడానికి మొదలుపెట్టిన దేవుని బిడ్డలమైన మన జీవితములలో శుభము కలగాలని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాను. మామూలుగా పెళ్ళి రోజు, పుట్టినరోజు, పండుగ రోజులలో స్నేహితులతో, బంధువులతో శుభము పలుకుతాము. కాని దేవునికి బహుప్రియులుగా ఉండేవారికి దేవుని వాగ్దానము నిత్యము శుభము. కీడులతో నిండిన, భద్రత లేని లోకములో దేవుని బిడ్డలకు శుభవాగ్దానము. 'ఇది యెహోవా ఏర్పాటుచేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము.' నీకు భయము లేదు. దిగులు లేదు. నీకు నిత్యము శుభము!

ఈమాట దేవుని దూత దానియేలుకు దేవుని ఆజ్ఞద్వారా తెచ్చిన శుభ సందేశం. దానియేలు 21 రోజులు ఉపవాసం చేసి ప్రార్థనలో గడిపి దేవుని యొద్దనుండి పొందిన వాగ్దానం. పరిశుద్ధ గ్రంథములో షరతు లేకుండా ఏ వాగ్దానం లేదు. దానియేలు దేవునియందు భయభక్తులు కలిగి ఆయన ఆజ్ఞలు కట్టడలు అనుసరించి, దైవ భయముతో దేవుని ఆజ్ఞలు మీరకుండా నీతి ప్రవర్తన కలిగిన వ్యక్తి. కనుక దేవుని వాగ్దానమునకు వారసుడయ్యాడు.

**"పారసికరాజగు కోరెషు పరిపాలన కాలములో మూడవ సంవత్సరమున బెల్తెషాజరు అను దానియేలునకు ఒక సంగతి బయలుపరచబడెను; గొప్ప యుద్ధము జరుగునన్న ఆ సంగతి నిజమే; దానియేలు దాని గ్రహించెను; అది దర్శనమువలన అతనికి తెలిసిన దాయెను. ఆ దినములయందు దానియేలను నేను మూడు వారములు దు:ఖ ప్రాప్తుడనైతిని. మూడు వారములు గడచువరకు నేను సంతోషముగా భోజనము చేయలేకయుంటిని; మాంసము గాని, ద్రాక్షారసము గాని నా నోటిలోనికి రాలేదు, స్నానాభిషేకములను చేసికొనలేదు".** – దానియేలు 10:1–3

దానియేలుకు పరమందున్న దేవుడు గొప్ప మర్మములు బయలుపరుస్తున్నాడు. దేవునికి దగ్గరగా ఉండి ఆయనతో సహవాసము చేసేవారికి దేవుడు తన మర్మములను తెలియజేస్తాడు. వారు ఎల్లప్పుడు దైవస్వరము వింటారు. దేవుని భుజంమీద, రొమ్ము మీద ఆనుకునేవారు పనిపాటల్లో, దినచర్యలో ఉన్నా, ఎల్లవేళల్లో దేవుని స్వరము వినగలరు. దేవుడు జరగబోయే కార్యములను దానియేలుకు బయలుపరచాడు. దేశము మీదికి గొప్ప యుద్ధము, కీడు రానైయున్నదని తెలియజేశాడు. ఎందుకంటే దానియేలు దేవునికి బహు ప్రియుడిగా ఉన్నాడు.

**"యెహోవా మర్మము ఆయనయందు భయభక్తులు గలవారికి తెలిసియున్నది. ఆయన తన నిబంధనను వారికి తెలియజేయును."** – కీర్తనలు 25:14

అందుకు దానియేలు దు:ఖప్రాప్తుడై ఉపవాసముండి 21 రోజులు దేవుని సన్నిధిలో గడిపాడు. దానియేలు ఉపవాసములో పూర్తిగా ఆహారము మానివేయలేదు. కాని ఆహారములో మాంసము ద్రాక్షారసము తీసికోలేదు. స్నానాభిషేకములు లేకుండా తన్ను తాను తగ్గించుకొని తన రాజ్యముకొరకు విజ్ఞాపన చేశాడు. అప్పుడు దేవుని దూత దానియేలు వద్దకు పంపబడింది.

"దానియేలూ, నీవు బహు ప్రియుడవు గనుక నేను నీయొద్దకు పంపబడితిని; నీవు లేచి నిలువబడి నేను నీతో చెప్పు మాటలు తెలిసికొనుమనెను. అతడీమాటలు నాతో చెప్పగా నేను వణకుచు నిలువబడితిని అప్పుడతడు – దానియేలూ, భయపడకుము, నీవు తెలిసికొనవలెనని నీ మనస్సును అప్పగించి, దేవుని యెదుట నిన్ను తగ్గించుకొనిన ఆ మొదటి దినము మొదలుకొని నీవు చెప్పిన మాటలు వినబడినవి గనుక నీ మాటలనుబట్టి నేను వచ్చితిని". – దానియేలు 10:11,12

**"అతడు (దేవుని దూత) మరల నన్ను (దానియేలును) ముట్టి నన్ను బలపరచి – నీవు బహు ప్రియుడవు, భయపడకుము, నీకు శుభమవునుగాక, ధైర్యము తెచ్చుకొమ్ము. ధైర్యము తెచ్చుకొమ్మని నాతో చెప్పెను".** – దానియేలు 10:18,19

పరిశుద్ధ గ్రంథంలోని ప్రతీ వాగ్దానం శుభ వాగ్దానమే.

"ఆయన చేసిన శుభవాగ్దానములో ఒక మాటైన తప్పిపోయినది కాదు". – 1 రాజులు 8:56

పాపివైన నన్ను సిలువలో చిందిన రక్తంద్వారా కడిగి పవిత్రపరచి, పరిశుద్ధపరచి పరిశుద్ధ జనముగా, విలువైన సొత్తుగా, రాజులైన యాజక సమూహములో చేర్చి పితరులతో చేసిన ప్రతి వాగ్దానమునకు వారసులుగా చేశాడు.

ఉదా:– తండ్రి సంపాదించిన దానిలో కుమార్తెగా, కుమారుడిగా ఏలాగు వారసత్వము పొందుతామో అదే విధముగా ప్రభువు చేసిన ప్రతి వాగ్దానమునకు క్రీస్తుతోడి వారసులము.

పునరుత్థానుడైన ప్రభువు – తనను వెదకడానికి పెందలకడనే సుగంధ ద్రవ్యములతో వచ్చిన స్త్రీలతో – మీకు శుభమవును గాక అని పలికెను. ప్రేమలో భయముండదు. ఆ స్త్రీలు ప్రభువునెంతగా ప్రేమించారంటే శిష్యులు భయపడి దాగిన వేళ, ఇంకా చీకటి యుండగానే ప్రభువు దేహమును తీసికొని రావడానికి వెళ్ళారు. మృత దేహముకొరకు వెళ్ళినవారికి సజీవుడైన పునరుత్థానుడైన ప్రభువు దర్శనమిచ్చి శుభాశీస్సులు పలికాడు.

ఎన్ని ప్రార్థనలు చేసినా జవాబు రావడంలేదని కొందరంటారు. కాని వారికి నా సమాధానం వారు దేవున్ని సరిగ్గా ప్రేమించడము లేదంటాను. దేవునికి ఇవ్వవలసిన స్థానము ఇవ్వడము లేదు. దేవుని వెదకేవారు ఆయనను కనుగొంటారు. వెదకేవారికి ఆయన ప్రత్యక్షమవుతాడు. వారికి ముందుగా నడుస్తాడు. ఆయనను ప్రేమించేవారిని ప్రేమిస్తాడు. మన జీవితములో దేవునికి మొదటి స్థానము ఇవ్వాలి. దేవునికి దగ్గరగా ఉండి వాగ్దానములు ఎత్తిపట్టి ప్రార్థిస్తే కీడులన్నీ తొలగిపోతాయి. ఏమేమో ఊహించుకొని కలలు కంటాము. కాని దేవునిలో లేకుంటే కలలు చెదరిపోవటానికి ఒక్క నిమిషము చాలు. నీకున్న ఆస్థి, నిన్ను ప్రేమించే భర్త, బిడ్డలను చూస్తూ దేవున్ని మరచిపోతున్నావేమో జాగ్రత్త! ఒక రెప్పపాటులో నీవు ప్రేమించే ప్రతిదీ నీకు దూరము అవుతుంది. కావున నిత్యము యెహోవాయందు భయభక్తులు కలిగియుండాలి. ఆయనను హత్తుకొని, ఆయన నామస్మరణలో జీవితయాత్రలో ముందుకు సాగినప్పుడు శుభము కలుగుతుంది.

పాపము చేసేవారికి కీడు వాకిటనే పొంచియుంటుంది. నీవు చేసే పాపము నిన్ను పట్టుకుంటుంది. కాబట్టి మన జీవితాలు – నీవు బహుప్రియుడవు. నీకు శుభమవును గాక అని చెప్పే విధంగా ఉండాలి.

# 2. నీ మార్గములమీద వెలుగు ప్రకాశించును - యోబు 22:28

**"మరియు నీవు దేనినైన యోచనచేయగా అది నీకు స్థిరపరచబడును. నీ మార్గములమీద వెలుగు ప్రకాశించును".** – యోబు 22:28

నీ మార్గములలో వెలుగు లేకుంటే నీ త్రోవ అంతా చీకటి. గాఢాంధకారము. నీవు వేసే అడుగులు ఎటు వెళ్తున్నాయో ఎరుగవు. నీ మార్గములలో దేవుని వెలుగు ప్రకాశించాలంటే నీవేమి చేయాలో షరతులు

"ఆయనతో (దేవునితో) సహవాసముచేసిన యెడల నీకు సమాధానము కలుగును. ఆలాగున నీకు మేలు కలుగును. ఆయన నోటి ఉపదేశమును అవలంభించుము. ఆయన మాటలను నీ హృదయములో ఉంచుకొనుము. సర్వశక్తునివైపు నీవు తిరిగిన యెడల నీ గుడారములలోనుండి దుర్మార్గమును దూరముగా తొలగించినయెడల నీవు అభివృద్ధి పొందెదవు. మంటిలో నీ బంగారమును ఏటిరాళ్లలో ఓఫీరు సువర్ణమును పారవేయుము. అప్పుడు సర్వశక్తుడు నీకు అపరంజిగాను ప్రశస్తమైన వెండిగాను ఉండును. అప్పుడు సర్వశక్తునియందు నీవు ఆనందించెదవు. దేవునితట్టు నీ ముఖము ఎత్తెదవు. నీవు ఆయనకు ప్రార్థనచేయగా ఆయన నీ మనవి నాలకించును నీ మ్రొక్కుబళ్లు నీవు చెల్లించెదవు మరియు దేనినైన యోచనచేయగా అది నీకు స్థిరపరచబడును నీ మార్గములమీద వెలుగు ప్రకాశించును." – యోబు 22:21–28

మనము బైక్‌మీద గాని, కారులో గాని ప్రయాణిస్తున్నప్పుడు కరెంటు పోయిందనుకోండి. రోడ్డంతా చిమ్మ చీకటి. రోడ్డుమీద ఉన్న గుంటలు, కరకు రోడ్డు, ఏముందో తెలియదు. కొన్ని రోజుల క్రితము పేపర్లో చదివాను. రాత్రి సమయములో డ్యూటీనుండి ఇంటికి వెళ్తూ చీకటిలో కనబడక డ్రైనేజీ కొరకు తీసిన గోతిలో పడి ఒక వ్యక్తి ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

"భక్తిహీనుల మార్గము గాఢాంధకారమయము తాము దేనిమీద పడునది వారికి తెలియదు". – సామెతలు 4:19

దేవునిలో లేనివారి ఆత్మీయ స్థితి ఈలాగే ఉంటుంది. స్వబుద్ధిని ఆధారము చేసికొని స్వంత చిత్తముతో లోకాశలే సర్వమని తలంచుచూ భక్తిహీనతతో గర్వముతో విర్రవీగుతుంటారు. అట్టివారి మార్గము గాఢాంధకారమయము. విశ్వాసులకు వెలుగు బిడ్డలని పేరు. ఎల్లప్పుడు నీలో ఒక తపన ఉండాలి. ఏమి చేస్తే నా జీవితము, నా కుటుంబము వెలుగు మయమవుతుందని? పరిశుద్ధ గ్రంథములో కీర్తనలు 119:105. "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది". దేవుని వెలుగు నీ మార్గములో ప్రకాశించాలంటే వాక్యానుసారముగా నడచుకోవాలి. ఈ వాగ్దానం నీ జీవితంలో నెరవేరాలంటే కొన్ని షరతులు పాటించాలి.

1) ఆయనతో సహవాసము చేయాలి. అంటే ప్రార్థనలో వాక్యము చదవడములో ఆయనతో సహవాసము కలిగియుండాలి.

2) ఆయన ఉపదేశములు అవలంభించాలి

3) ఆయన మాట వినాలి

4) ఆయన వైపు తిరగాలి

5) నీ గుడారమునుండి దుర్మార్గము తొలగించాలి

6) మంటిలో నీ బంగారము ఏటిరాళ్ళలో ఓఫీరు సువర్ణమును పారవేయాలి. అంటే అక్షరాల నీ బంగారము మంటిలో పడవేయుమని అర్థ కాదు కాని నీ బంగారంకంటే నీకున్న వాటికంటే దేవునికి మొట్టమొదటి స్థానమిచ్చి దేవున్ని ప్రేమించాలి. అప్పుడు సర్వశక్తుడే నీకు అపరంజిగాను ప్రశస్తమైన వెండిగాను ఉంటాడు. ఆయన నీతో ఉంటే ఎంత ఆనందము. "నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు నీ కుడిచేతిలో నిత్యము సుఖములు కలవు". కీర్తనలు 16:11

7) దేవునితట్టు నీ ముఖం ఎత్తాలి. విశ్వాసి ఎప్పుడూ దేవునితట్టే చూడాలి. పంది ఎప్పుడూ క్రిందికే చూస్తుంది. ప్రాణం పోయేటపుడు ఆ ఒక్కక్షణం మాత్రమే పైకి చూస్తుంది. మనము పందివలె ఉండకూడదు.

"వారు ఆయనతట్టు చూడగా వారికి వెలుగు కలిగెను వారి ముఖము లెన్నడును లజ్జింపకపోవును." – కీర్తనలు 34:5

ఈ షరతులన్ని నీవు పాటిస్తే, నీవు దేనినైనా యోచన చేస్తే అది నీకు స్థిరపరచబడుతుంది. నీ మార్గములమీద వెలుగు ప్రకాశిస్తుంది. నేను పదివేల మంది విశ్వాసులు కూర్చునే అతిపెద్ద మందిరము కావాలని దేవుడిని అడుగుతున్నాను. నా పిల్లలు భక్తులు కావాలని నా ముసలితనములో వారు నిలువబడి ఆత్మాభిషేకముతో వాక్యం అందించాలని ఆశిస్తున్నాను. ఇప్పుడు ఆత్మలో ఎదుగుచున్న ఆత్మీయ బిడ్డలందరు వెలుగు జ్యోతులవలె ప్రకాశించి సంఘములవలె నిలువవలెనని నా ఆశ. దేవుడు నా ఆశ తప్పకుండా నెరవేరుస్తాడు. ఎందుకంటే నేను ఆయనలో ఉన్నాను. ఆయన సేవ చేస్తున్నాను. నా యోచనలు (ప్లాన్స్) దేవుడు స్థిరపరుస్తాడు.

"నీతిమంతులు ఆశించునది వారికి దొరుకును." – సామెతలు 10:24

"నీతిమంతుల వేరు చిగుర్చును." – సామెతలు 12:12

మీ జీవితాలలోకూడా ఎన్నో ఆలోచనలు, ఆశలు ఉండవచ్చు. మీ పిల్లలు డాక్టర్, ఇంజనీర్ కావాలనో, స్వంత గృహము కావాలనో లేక అప్పుల బాధనుండి విడిపింపబడాలనో ఏదేదో ఆశిస్తాము. నీ యోచనలు సఫలమై నీ మార్గములలో ఆయన వెలుగు ప్రకాశించాలంటే దేవుడు చెప్పిన ప్రతి షరతు పాటిస్తే వాగ్దానమునకు వారసుడవు అవుతావు. వాగ్దానము ఎత్తి ప్రార్థించి దానిని స్వతంత్రించుకొని అది నీ జీవితములో విశ్వాసము ద్వారా పొందగలవు.

**GOOD NEWS**

**For those who wants to study MBBS (MD) in Abroad**

Course : 6 Years

University tuition fees : ₹ 18 Lakhs
(can be paid on installments)

Consultancy Service charge ₹ 50,000 only

Admission Letters, Visa, Medical, Embassy, Ministry of external affairs, Documentation works and Flight ticket : ₹ 1,00,000

Please contact for immediate Admission and more details :
M.Joshua & Danielson
+91 9866 060 731, 7680866877

**New Hope Educational Consultancy**
Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.


**ప్రశ్నలు**

1) సూదిబెజ్జము అనగానేమి? "నూతన నిబంధన"

2) కోరేషు తల్లిదండ్రులెవరు? "పాత నిబంధన"

మీ జవాబులకు గడువు : జూన్ 30 వరకు పెంచడమైంది.

**ఖచ్చితమైన జవాబులకు బహుమతి 500/- రూ.లు 'క్రైస్తవనాడు' ద్వారా చెల్లింపబడును**



ప్రశ్నోత్తరుడు : **డా.జాన్ దేవదాస్**, హైద్రాబాద్

జవాబులు ఎక్కువమంది చెబితే చీట్లువేసి వారిలో ఇద్దరిని ఎన్నికచేసి, ఆ వివరాలు జూలై మొదటి 'క్రైస్తవనాడు'లో ప్రచురిస్తాం.. బహుమతులు పంపిస్తాం! దేవుని వాక్యం యెడల అనేకులకు ఆసక్తి కలిగించి పురిగొల్పాలన్న డా.జాన్ దేవదాస్‌గారి ఆలోచనబట్టి రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమ కొనసాగింపుపై మీ అభిప్రాయాలనూ ఆహ్వానిస్తున్నాం - బ్రదర్ వై.కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్).

# ప్రపంచ ప్రార్థనా దినం

**విశాఖపట్నం సిటి**




బిషప్ ఎం.ఎ.పాల్

బిషప్ ఎం.ఎ.పాల్ ప్రసంగంతో సా॥4గం॥ల నుంచి రాత్రి వరకు సాగింది ప్రపంచ ప్రార్థనా దినం. అందుకు గురజాడ కళాక్షేత్రం వేదికైంది. విశాఖ సిటి వరకు ఉన్న పాస్టర్లెందరో పాల్గొన్న ఈ కార్యక్రమంలో విశ్వాసులూ అధిక సంఖ్యలోనే పాల్గొన్నారు.

## విచిత్రంగా కన్పించే వేషధారణ!

వేదికపైనున్న సేవకులు చెన్నై (తమిళనాడు) వారికి మల్లే తెల్లనిషర్టు లుంగీలతో దర్శనమిచ్చారు. హాజరైన విశ్వాసులకు చాలా ఆశ్చర్యమనిపించింది. అందుక్కారణమేంటో తెలియక తికమకపడ్డారు. 'క్రైస్తవనాడు' సంప్రదిస్తే విశ్వాసులకు కొత్తగా కనబడుతుందన్నట్లు సమాధానం వచ్చింది. ఈసారి జరిగిన ప్రపంచ ప్రార్థనా దినోత్సవంలో వాక్యం, ప్రార్థనలు అందర్నీ ఆలోచింప జేసాయి. విశ్వాసులూ జరిగిన కార్యక్రమాన్ని బట్టి సంతోషించారు. ప్రార్థనల్లో ప్రపంచ, దేశ, రాష్ట్ర, స్థానిక సమస్యలన్నిటిని గురించి పాస్టర్లు ప్రార్థనలు చేసారు.



రెవ.నక్కా కృపారావు



రెవ.ఎం.ఆర్.మోహనరావు



రెవ.జార్జి చీడి



పాస్టర్ పరమానందం



రెవ.జాన్ సుధాకర్



శ్రీమతి మెర్సీజాన్



**గాజువాక, విశాఖ**



బిషప్ ఎం.మోహనరావు



రెవ.యెహోషువా కమలాకర్

బిషప్ ఎం.మోహనరావు ఆధ్వర్యంలో, రెవ.శాంసన్, రెవ.ఆనంద్‌కుమార్, రెవ.సుభాకర్‌ల పర్యవేక్షణలో ప్రపంచ ప్రార్థన దినోత్సవం జరిగింది. ప్రసంగానికి ఒకప్పుడు విశాఖలోను, ప్రస్తుతం హైద్రాబాద్‌లో ఉంటున్న రెవ.యోహోషువా కమలాకర్ వచ్చారు. తన ప్రసంగంలో ఆయన రకరకాల చలోక్తులు హావభావ విన్యాసాలు చూపారు. దీనిపై అనేక విమర్శలూ రేగాయి. బిషప్ ఎం.మోహనరావు ప్రార్థనలోను, వాక్యంలోను ఎంతో భయభక్తులు చూపుతారు. ఆయనకు ఇలాంటి విషయాలు ఎంతమాత్రం నచ్చవు. అయినా ఆయన సహనం వహించుట మాకు ఆశ్చర్యం కలిగించిందని విశ్వాసులు చర్చించుకున్నారు.




సహనం చూపుటలోను, ఇతరులపై ప్రేమ చూపుటలోను బిషప్ ఎం.మోహనరావు గురించి ఆయన చేస్తున్న సేవలే రుజువు అనీ చర్చించుకున్నారు. ఏదేమైనా బిషప్ ఎం.మోహనరావు తదితర సేవకులు ఈ పారిశ్రామిక వాడకు దీవెనలను తెచ్చేందుకు జరిపే ప్రతీ కార్యక్రమంలోను పాల్గొనేందుకు ఎంతో సంతోషిస్తామంటుంటారు ఆ ప్రాంతీయులు. బిషప్ ఎం.మోహనరావు దంపతులు చేస్తున్న సేవలనుబట్టి ఆ ప్రాంతీయులు మంచి సాక్ష్యమిస్తుంటారు. ప్రార్థనదినం కార్యక్రమ ఆద్యంతం సేవకులున్నారు. ప్రార్థనల్లో ఎత్తుకున్న అంశాలు ఫలించాలని విశ్వాసులు కోరుకున్నారు.





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.